# దాసరులు

ఈ దాసరులు అనేవారు చాలా కాలమునుంచి ఆంధ్ర దేశంలో ఉన్నారు అని తెలుస్తున్నది.రాయల వారి ఆముక్తమాల్యదలో కూడా వీరి వివరణ ఉన్నది అని సాహితీకారులు చెపుతున్నారు. వీరు చాండాలిక అనే కిన్నెరను వాయిస్తూ, పదాలను పాడుతూ, మాల మాదిగ వారికి గురువులుగా, పురోహితులుగా పనిచేస్తూ ఇతర వృత్తిగా యాచిస్తూ ఉంటారు అని ఆముక్తమాల్యద కావ్యంలో విపులంగా ఉంది.

వీరి వేషధారణ బహు విచిత్రంగా , సుందరంగా ఉంటుంది - శంఖు చక్రాలు కలిగి, ఇత్తడితో చేసిన కుండలాలు ధరించి, జింక కొమ్ములు, మొగిలి ఆకుల గొడుగు, గుఙ్డపు వెంట్రుకలతో తయారు అయిన విసనకఱ్ఱ, తోలు తిత్తి, చంకలో బుట్ట, మెడలో తులసి పేరులు, చిట్టి తాళాలు. ముఖాన తెల్ల పంగనామాలు పెట్టుకుని ఇంటింటికీ వెళ్ళి యాచిస్తూ ఉంటారు. ఇప్పటికీ మన గ్రామాల్లో వీరిని చూడవచ్చు

వీరి భాష, జీవన శైలి ఇతర విశేషాలు తెలిస్తే పంపించమని విన్నపము.

మీ వంశీ

Keywords: dAsarulu, mAla, mAdiga, yachaka vrutti, palle seemalu, Amukta mAlyada lO dAsarula vEsha bhAsha vivaraNa



PDF created with pdfFactory trial version www.pdffactory.com